# Criminal Law Reforms Awareness Project

# నేర చట్టాల సంస్కరణల అవగాహనా యోజన (CLRAP)

హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ చే ఏర్పాటు చేయబడిన నేర చట్టాల సంస్కరణల కమిటీ పై వ్యాఖ్యానాలని సమగ్రపరచడం మరియు ప్రచారం చేయడం ఈ వెబ్సైట్ యొక్క లక్ష్యం. కమిటీ యొక్క విధానం అస్పష్టంగా ఉంది, కానీ భారతదేశ నేర చట్టం లో చాలా విస్తృతమైన మార్పులను సిఫారసు చేయాలనే లక్ష్యం స్పష్టంగా ఉంది. భారతదేశంలో నేర చట్టానికి లోబడి బాధితుడిగా, నిందితుడిగా లేదా శాంతియుత సమాజం లో జీవించాలనుకునే ప్రతి ఒక్కరి పై ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అంతేకాక, నేరన్యాయ వ్యవస్థ ప్రజల పై భిన్నంగా ప్రభావితం చూపిస్తుంది. మతపరమైన మైనారిటీలతో పాటు పేద, దళిత మరియు ఆదివాసీ వర్గాలు పోలీసు హింస, సుదీర్ఘకాలం నిర్బంధించడం, కఠినమైన శిక్షలు మరియు సరైన చట్టపరమైన ప్రాతినిధ్యం లేకపోవటం ద్వారా నేర న్యాయవ్యవస్థ యొక్క భారాన్ని మోస్తున్నాయి. లింగ ఆధారిత హింసను ఎక్కువగా అనుభవించే మహిళలు, ట్రాన్సజెండర్ , మరియు లైంగిక మైనారిటీలు తరచుగా నేర న్యాయవ్యవస్థ ద్వారా నిరాశకు గురవుతున్నారు. మనలో ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా మన సమాజంలో అణగారిన వర్గాలకు నేర చట్టాల సంస్కరణల వల్ల కలిగే ప్రభావాలను అర్థం చేసుకోవడం అనివార్యం .

ఈ వెబ్సైట్ ప్రస్తుతం చేపట్టిన సంస్కరణల ప్రక్రియలోని సమస్యలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. కమిటీ కార్యకలాపాలు మరియు కూర్పులోని ప్రధాన అభ్యంతరాలను ఈ పేజీలో

సంక్షిప్తము చేశాము. ఈ వివరాలు ప్రధానంగా కమిటీ కూర్పులో సరైన ప్రాతినిధ్యం లేకపోవటం , కమిటీ యొక్క మినహాయింపు పద్ధతులు, దాని యొక్క అస్పష్టమైన ప్రనితీరు, అడిగిన ప్రశ్నల రూపకల్పన మరియు పనిని పూర్తి చేయడానికి ఉండే తక్కువ కాలవ్యవధి కి సంబంధించినవి. ఇక్కడ చర్చించే విషయాలు న్యాయపరమైన శిక్షణ ఉన్నా లేకున్నా అందరికీ అర్థమయ్యే విధంగా అందుబాటులో ఉంచటం జరిగింది. ఈ కమిటీ యొక్క కార్యకలాపాలు ప్రజాప్రయోజనం కోసం అని మేము బలంగా చెప్తున్నాము, దీని గురించి మనమందరం ఆలోచించాలి.

కష్ట సమయంలో రాజ్యాంగ విలువలకు మరియు జాతీయ,సంఘాల మరియు వ్యక్తిగత రక్షణ మరియు భద్రతకు ప్రాధాన్యమిచ్చే సంస్కరణలను సిఫార్సు చేయటం ఈ కమిటీ యొక్క లక్ష్యం. విశ్వవ్యాప్త కోవిడ్ - 19 మహమ్మారి ద్వారా దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో ప్రభుత్వం ఇప్పటికే పౌరుల శ్రమ, పర్యావరణ మరియు భూ హక్కులపై ప్రభావం చూపే సుదూర 'సంస్కరణలను' ప్రతిపాదించింది.ఉద్యమకారులు, విద్యార్థులు, మైనారిటీలు మరియు విద్యావేత్తలపై, కఠినమైన నేర చట్టాలను (జాతీయ భద్రతా చట్టం, 1980 (ఎన్ఎస్ఏ) మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలు (నివారణ) చట్టం, 1967 (యుఎపిఎ) ప్రభుత్వం ప్రయోగిస్తుంది.

ఈ నేపథ్యంలో, నేర చట్టం యొక్క వివిధ అంశాలను గరిష్ట పారదర్శకత మరియు జవాబుదారీతనంతో సంస్కరించడానికి, న్యాయంగా మరియు న్యాయం యొక్క విలువలను సమర్థించటానికి విస్తృతమైన ఆదేశం కలిగిన కమిటీ చాలా ముఖ్యం. నేర చట్టాల యొక్క వివిధ అంశాలకు

సంస్కరణ అవసరమే అయితే, ఈ క్రింది సమస్యల వలన కమిటీ దాని బాధ్యతలను పూర్తిగా నిర్వహించలేకపోవచ్చు.

*1. అస్పష్టత*

అ. కమిటీ ఏర్పడిన నాటి నుంచి దాని యొక్క నియమ నిబంధనలు బహిరంగపరచలేదు. ఇవి కమిటీ యొక్క పనితీరు మరియు సిఫారసుల రూపకల్పనకు ఉపయోగపడతాయి మరియు కమిటీ ఏమి చేయాలో / చేయకూడదో అర్థం చేసుకోవడం తప్పనిసరి.

ఆ. సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా వచ్చిన స్పందనలను ప్రచురించటానికి కమిటీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కమిటీ తుది నివేదికలో వివరాలను తప్పుగా పేర్కొనడం మరియు వక్రీకరణను నివారించడానికి ఇది చాలా ముఖ్యం.

*2. కాలక్రమం*

అ. విశ్వవ్యాప్తంగా కోవిడ్ – 19 మహమ్మారి వలన నెలకొన్న క్లిష్ట పరిస్థితుల్లో ఈ కమిటీ ఏర్పాటు జరిగింది. ఇది రాసే సమయానికి ప్రపంచంలో ఏ దేశంలోనూ (యూ. ఎస్. ఏ మరియు బ్రెజిల్ మినహా) భారత దేశంలో ఉన్న కరోనా కేసులు కంటే ఎక్కువ ఉండి ఉండవు . ప్రజారోగ్య సదుపాయాల పై ఉన్న తీవ్ర వత్తిడి, పెరుగుతున్న నిరుద్యోగస్థితి ఇంకా

మరెన్నో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని మనుగడ సాగిస్తున్నారు. ఇటువంటి సమయంలో భాగస్వాములందరూ పూర్తి స్థాయి లో నిమగ్నమమతారని ఆశించలేము.

ఆ. ఈ వెబ్ సైట్ ప్రకారం, నేర చట్టాలలో సంస్కరణలు, ప్రాముఖ్యం కలిగిన మరియు విధానపరమైన చట్టాలలో సంస్కరణలు సిఫార్సు చేయటం కమిటీ లక్ష్యం. ఈ వర్గాలలో ప్రతి ఒక్కటి విస్తృత పరిధిని కలిగి ఉంటుంది. ఉదాహరణకు ప్రాముఖ్యమైన చట్టాల పై ఉన్న విభాగం నేరాలను/అపరాధాలను ఎలా నిర్వచించాలో వివరిస్తుంది. ఏ ప్రవర్తనను నేరపూరితమైనదిగా పరిగణించాలి; నేరం చేయాలనే ఉద్దేశ్యం లేకుండా ఎవరినైనా శిక్షించగలిగినప్పుడు; ఒక వ్యక్తి నేరం చేయటానికి ప్రయత్నించినప్పుడు, ఎటువంటి పరిస్థితులలో బాధ్యత వహిస్తాడు; ఎవరైనా దోషిగా తేలినప్పుడు దేశం ఎలా స్పందించాలి; నేరానికి సంబంధించి అన్ని అంశాలు ఉన్నప్పటికీ ప్రతివాదిని నిర్దోషిగా ప్రకటించినప్పుడు; ఇండియన్ పీనల్ కోడ్, 1860 (ఐపిసి) పరిధిలోని ఏ నిర్వచనాలు సవరించాలి; క్రియాలోపాలు ఉన్నప్పుడు శిక్షించబడాలి; ఐపిసి కింద నేరాలను ఎలా వర్గీకరించాలి మరియు ' ఇతర అవసరమైన సంస్కరణలు'. ఆరు ప్రశ్నావళిలలో భాగంగా కమిటీ సమీక్షిస్తున్న మూడు వర్గాల చట్టాలలో ఇది ఒకటి. అయినప్పటికీ, ఈ మొత్తం సంప్రదింపుల ప్రక్రియ 2020 జూలై 4 నుండి 2020 అక్టోబర్ 9 వరకు సుమారు మూడు నెలల్లో ముగించబడుతుంది. 300 వందల ప్రశ్నలు కలిగిన ఈ 6 ప్రశ్నావళిలకు సంబంధించిన స్పందనలను సమర్పించటానికి కమిటీ వివిధ సమయ నిబంధనలు ఏర్పాటు చేసింది. ఇంత తక్కువ సమయంలో నేరన్యాయ వ్యవస్థ సమగ్ర పరిశీలన అనేది వాస్తవికతకు దగ్గరగా లేదు మరియు ఆశించదగిన పరిణామం కూడా కాదు.

సాధారణ పరిస్థితులలో కూడా మూడు నెలల్లో ఇన్ని మార్పులలో పౌరులు నిమగ్నమవ్వటం కష్టతరం, అందులోనూ ఈ మహమ్మారి ఉన్న సమయంలో వాస్తవంగా అసాధ్యమనే చెప్పాలి. సందర్భానుసారంగా గతం లో ఏర్పరచిన మాలిమత్ కమిటీ తన నివేదికను సిద్ధం చేయడానికి రెండున్నర సంవత్సరాలు సమయం తీసుకున్నట్లు గమనించగలరు .

*<u>3. ప్రశ్నావళిలు</u>*

అ. ప్రశ్నావళిలు చాలా విస్తృతంగా ఉన్నాయి. ఉదాహరణకు, ఆరు ప్రశ్నపత్రాలలో మొదటిది 46 ప్రశ్నలను కలిగి ఉంది. అయినప్పటికీ, ప్రశ్నావళిలలో గుర్తించిన రంగాలలో సంస్కరణలకు సంబంధించి కమిటీ ఎటువంటి సందర్భోచిత వివరాలను ఇవ్వలేదు. ఏ ప్రాతిపదికన కమిటీ చట్టంలోని ఆయా భాగాలలో సంస్కరణలు అవసరమని నిర్ణయించింది.

ఆ. ప్రశ్నావళిలు పేలవంగా రూపొందించబడినవి. కొన్నిసార్లు ప్రశ్నలు అస్పష్టంగా మరియు అర్థం కాకుండా ఉండటంతో పాటు నిరాధారమైన ఊహలకు ఆస్కారమిస్తున్నాయి. న్యాయ విద్య/ పరిజ్ఞానం లేని వారు ఇందులో ఉపయోగించిన భాషను ఖచ్చితంగా అర్థం చేసుకోలేరు. ఈ అంశాలను వివరించడానికి క్రింది ఉదాహరణ సహాయపడుతుంది.

**కమిటీ ప్రశ్నావళిలోని లోపాలకు ఒక ఉదాహరణ: 'కఠిన బాధ్యత'**

విడుదల చేసిన మొదటి ప్రశ్నావళి లోని ఒక ప్రశ్న ఈ విధంగా ఉంది. 'ఐ.పి.సి పరిధిలోని నేరం యొక్క లక్ష్యం మరియు స్వభావానికి సంబంధించిన ఏ సూత్రాలు కఠినమైన బాధ్యతాయుతమైన నేరాల ప్రస్తావనకు మార్గదర్శకంగా ఉన్నాయి.?' న్యాయశాస్త్రం గురించి అవగాహన

లేనివారికి అసలు ‘కఠిన బాధ్యత’ గురించి అవగాహన ఉండదు. 'కఠిన బాధ్యత'ను ఎలా అర్థం చేసుకోవాలో కమిటీ కూడా ఎలాంటి సూచనల ఇవ్వలేదు. అసలు కఠిన భాద్యత అంటే ఏంటి అని చూస్తే, మామూలుగా ఏదైనా ఒక చర్యని నేరంగా ఎప్పుడు పరిగణిస్తారు అంటే ఐతే ప్రతివాది ఆ పనిని ఉద్దేశ్యపూర్వకంగా చేసి ఉండాలి లేకపోతే దురుద్దేశంతో అయినా చేసి ఉండాలి. స్థూలంగా చెప్పాలంటే ఒక నేరాన్ని కఠిన బాధ్యతా నేరంగా పరిగణించడానికి ఆ నేరం ఏ ఉద్దేశంతో చేశారు అనేది పరిగణలోకి రాదు. ఉదాహరణకు ఒక చెల్లని చెక్ ఇచ్చిన విషయంలో ఆ చెక్ ఇచ్చిన వ్యక్తి అది ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదు కాబట్టి నిర్దోషిగా అతనిని పరిగణించకూడదు. అదేవిధంగా వేగ పరిమితిని మించి వాహనాన్ని నడిపిన వ్యక్తి పై ఆమె ఉద్దేశ్యపూర్వకంగా వేగ పరిమితి దాటి వాహనం నడపలేదు కాబట్టి చట్టపరమైన చర్యల నుంచి మినహాయించకూడదు. న్యాయశాస్త్రంలో కఠిన బాధ్యత సరిహద్దుల గురించి వివరించలేదు. ఒక వ్యక్తి నేరాన్ని ఉద్దేశ్యపూర్వకంగా కాకుండా నిర్లక్ష్యం వల్ల చేసినట్లయితే కొందరు దానిని కఠిన బాధ్యతా నేరంగా పరిగణించాలి అని చెప్తారు. ప్రతివాది నిందార్హులుగా వ్యవహరించని పక్షంలో చట్టం కఠిన బాధ్యత కింద పరిగణించవచ్చని మరికొందరు చెప్తారు. ఈ ఆలోచనా విధానం ప్రకారం నిర్లక్ష్యమైన ప్రతివాది నిందార్హులుగా వ్యవహరిస్తే ఆ నేరాన్ని కఠిన బాధ్యత నేరంగా పరిగణించలేరు. అసలు కమిటీ కఠిన బాధ్యత నేరాన్ని ఎలా అర్థంచేసుకున్నారో తెలియకుండా ఈ విషయం పై చర్చించటం అసాధ్యం. కటిన బాధ్యతా నేరం యొక్క తీవ్ర పరిమాణాలు చూసినట్లయితే -

ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేయకపోయినా దోషిగా గుర్తించటమనేది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. కఠిన బాధ్యతాయుత నేరాలు ఐ. పి. సి లో సమస్యాత్మక విషయాలలో లేవని చెప్పటానికి దీని పై పరిశోధనలకి సంబంధించిన వివరాలు ఈ వెబ్ సైట్ లో అందుబాటులో లేవు.

ఈ. కమిటీ ప్రణాళిక ప్రకారం, మొదటిగా విషయం తరువాత విధానం చివరిగా సాక్ష్యం గురించి ప్రశ్నావళిలను క్రమ పద్ధతిలో విడుదల చేస్తుంది. ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న ఈ చట్టపరమైన విషయాలను ఒక క్రమ పద్ధతిలో చేయాలనుకోవటం ఆచరణాత్మకమైనది కాదు. వివరంగా చెప్పాలంటే నేర చట్టాలు నేరం అంటే ఎంతో వివరిస్తాయి. విధానపరమైన మరియు సాక్ష్యాలకి సంబంధించిన చట్టాలు న్యాయస్థానాలలో నేరాలను ఎలా నిరూపించాలో వివరిస్తాయి. కొత్త నేరాలను జత చేయాలని లేదా ఉన్న నేరాలలో మార్పులు చేయటం లాంటివి భాగస్వామ్యులు సూచించవచ్చు అయితే ఇవి విధానపరమైన మరియు సాక్ష్యాపరమైన అంశాలను గౌరవిస్తూ నిస్పక్షపాతంగా విచారణ జరిగే విధంగా ఉండాలి. విధానం, విషయం మరియు సాక్ష్యాలకు సంబంధించిన వివరాలను విడి విడి గా పరిగణలోకి తీసుకుని సిఫార్సులు చేయటం కష్టతరం.

## *4. విధానం*

అ. కమిటీ కి సంబంధించిన సమాచారం ప్రధానంగా కమిటీ యొక్క వెబ్ సైట్ లో ప్రకటించటం జరిగింది. కమిటీ సంప్రదింపులలో పాల్గొనటం అనేది **ఆంగ్ల భాష లో** ఉన్న కమిటీ వెబ్ సైట్ లో **ఆన్లైన్ లో**

**అందుబాటులో ఉన్న వనరులను** ఉపయోగించుకోవటం ఎలా, అవసరమైన సమాచారాన్ని చేరుకోవటం ఎలా అనే విషయాల పై ఆధారపడి ఉంటుంది. సాధారణ సమయాలలో కూడా వివిధ భాషలతో బాహుళత్వం ఉండి ఇంటర్నెట్ పూర్తి స్థాయిలో అందుబాటులో లేని దేశం లో ఈ విధానం చాలా మంది ప్రజలని ఈ ప్రక్రియ నుంచి మినహాయిస్తుంది. ఈ మహమ్మారి సమయం లో ఆన్లైన్ ద్వారా తరగతులకు హాజారు కాలేక భారతీయ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న కఠిన వాస్తవాలను కూడా మనం గుర్తుచేసుకోవాలి.

5. <u>కూర్పు</u>

అ. ఈ కమిటీ లో కేవలం **5 మంది మాత్రమే సభ్యులుగా ఉన్నారు, వారు వేరొక చోట పూర్తి స్థాయిలో ఉద్యోగులుగా కూడా ఉన్నారు.** పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే సభ్యులు లేకుండా కేటాయించిన తక్కువ సమయం లో ఈ పనిని సమర్థవంతంగా మరియు ప్రజాస్వామ్యబద్ధంగా పూర్తి చేయటం సాధ్యమయ్యే విధంగా లేదు.

ఆ. కమిటీలో **జాతి, లైంగిక, లింగ, మత, లేదా కుల మైనారిటీల నుండి ప్రాతినిధ్యం లేనట్టు కనిపిస్తున్నది. కార్మికవర్గం** లేదా **బడుగు బలహీన వర్గాల** నుండి ఎటువంటి ప్రాతినిధ్యం లేదు. సమస్యాత్మక ప్రాంతాలను మినహాయించి చూసినా, **ఉత్తర భారతదేశంలోని పరిమిత భాగోళిక ప్రాంతానికి** వెలుపల ప్రదేశాల నుంచి సమితి లో సభ్యులు లేరు. ఎక్కువ హాని కలిగే అవకాశం ఉండి సరైన రక్షణ లేని అట్టడుగు వర్గాలతో పనిచేసే **పౌర సమాజ సంస్థల** నుండి ప్రాతినిధ్యం లేదు. ప్రజాస్వామ్య చట్టబద్ధత కొరకు, మరియు సంస్కరణ ప్రక్రియ అర్థవంతంగా మరియు ప్రభావవంతంగా ఉండటానికి నేర చట్టం ద్వారా ఎక్కువగా

ప్రభావితమయ్యే వారిని ఈ ప్రక్రియలో భాగం చేయాలి. ఉదాహరణకు, పరువు హత్యలను ఐ.పి.సి క్రింద ఒక నిర్దిష్ట నేరంగా చేయాలా? మరియు దానికి ఎటువంటి శిక్షలు ఉండాలి? అనే దానిపై సమితి అభిప్రాయాలను కోరింది. పరువు హత్యలు సాధారణంగా కులం, మతం లేదా లింగం ఆధారంగా అధికారం కొందరి ఆధీనంలోనే ఉండటానికి సమర్దిస్తాయి. ఈ సంఘటనల బాధితులు, వీటి గురించి మాట్లాడగలిగే వారు కమిటీ లో లేకుండా ఈ అంశం పై సంస్కరణలు ప్రవేశ పెట్టటం అవాంఛనీయం.

ఈ. వివాదాస్పద మైన అంశాలను పరిశీలించి, ప్రజలతో విస్తృత సంప్రదింపుల జరిపిన తర్వాత నే సంస్కరణల పై సిఫార్సు చేయటానికి భారత లా కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం. భారత లా కమిషన్ ప్రస్తావన లేకుండా ఇటువంటి ప్రాముఖ్యత కలిగిన పనిని వేరొక కమిటీ ద్వారా పూర్తి చేయాలని యోచించటం సమర్ధనీయం కాదు.

**పై విమర్శల నేపథ్యంలో, కమిటీ తక్షణమే పనిచేయడం ఆపివేయటం చాల ముఖ్యం. ప్రాతినిధ్య కమిటీ ఆధ్వర్యం లో తగిన సంప్రదింపులు జరుపుతూ, సరైన పద్ధతులతో అందరిని కలుపుకుని పారదర్శక విధానాలను అనుసరిస్తూ నేర చట్ట సంస్కరణలు ప్రవేశ పెట్టాల్సి ఉంటుంది. అది కూడా కోవిడ్-19 మహమ్మారి తీవ్ర ప్రభావాలు తగ్గుముఖం పట్టిన తర్వాత మాత్రమే.**